## కంటైనర్ ఢీకొని మహిళ మృతి : ఇద్దరికి గాయాలు



శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో వైద్యం కోసం వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మహిళ మృతిచెందగా మరో ఇద్దరు గాయపడినట్లు సమాచారం. రేణిగుంట పూసలవీధికి చెందిన రామచంద్రయ్య(36), చంద్రకళ(30), హర్ష(8) తమ ద్విచక్రవాహనంపై శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో వైద్యం కోసం బయలుదేరారు. వారు శ్రీకాళహస్తి మండలం తొండమనాడు మలుపు వద్దకు రాగానే వెనుకనుంచి శ్రీకాళహస్తి వైపు వస్తున్న ఒకంటైన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో చంద్రకళ అక్కడికక్కడే మృతిచెందగా రామచంద్రయ్య, హర్షలు తీవ్రగాయాలతో బయటపడ్డారు. శ్రీకాళహస్తి-తిరుపతి మద్యలో రోడ్ల విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనేపథ్యంలో వాహనాలు అదుపుతప్పుతున్నాయి. వైద్యం కోసం బయలుదేరి మార్గమద్యంలో మృతిచెందిన చంద్రకళ అకాలమృత్యుకు గురికాగా మృతదేహం వద్ద రోధనలు చూసిన వారిని కలచివేశాయి.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## ముక్కోటిలో త్రిశూల స్నానం

చంద్రగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త:



స్వర్ణముఖీనదీతీరాన వెలసియున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ముక్కోటి ఉత్సవాలలో ఆదివారం త్రిశూల స్నానం నిర్వహించారు. శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ముక్కోటి ఉత్సవాలను ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి వైభవంగా ముగించారు. ఆలయ ప్రధాన అర్చకులు సుబ్ర మణ్యం స్వామి ఉదయం ఆనందవల్లీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారికి అభిషేకం, విశేష అలంకరణ, భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. 9 గంటలకు కాలభైరవస్వామి వారికి అభిషేకం, 10.30 గంటలకు స్వర్ణముఖీ నదీ ప్రవాహంలో త్రిశూల స్నానం శాస్త్రోక్తంగా నిర్వ హించారు. సాయంత్రం 6 గంటలకు ఆలయ ఆవరణలో ధ్వజావరోహణం, ప్రసాద వినియోగం నిర్వహించారు.

# జోరువానలో వ్యవసాయ పనులు

### పంటపొలాల్లో చేరుతున్న వర్షపునీరు



### పొలాల్లోనే వదిలివేసిన వరినాట్లు



తొట్టంబేడు, నవంబర్ 13 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఈశాన్య రుతుపవనాల రాకతో గత నాలుగు రోజులుగా వర్షాలు పడుతున్నాయి. ఈనేపథ్యంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు ఏకదాటిగా మండలంలో వర్షం పడుతోంది. ఈనేపథ్యంలో అన్నదాతలు పంటపొలాల పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఎడతెరపిలేకుండా ఆదివారం నుంచి కురిసిన వర్షాలకు వ్యవసాయ పంటపొలాల్లో కొందరు వరినాట్లు వేస్తుండగా, మరికొందరు వరినాట్లు పంటపొలాల్లోనే వదిలేసి వెళ్ళిన దృశ్యాలు కనిపిస్తాయి. ఇక పంటపొలాల్లో వర్షపునీరుతో పంటపొలాలన్నీ జలమయం అయ్యాయి. వరినాట్లకు అదనుదాటిపోతుండడంతో ఓవైపు వరినట్లు వేసే పనిలో అన్నదాతలు నిమగ్నమయ్యారు. తొట్టంబేడు మండలంలో ఆదివారం 39.4మి.మీ వర్షపాతం నమోదవగా నవంబర్ నెల సాధారణ వర్షపాతం 330.4మి.మీ వర్షపాతం నమోదవ్వాల్సి ఉంది. ఈనెల 13వ తేదీ వరకు మండలంలో 187.2మి.మీ వర్షపాతం నమోదైంది. మండలంలోని ఇలగనూరు, శేషమనాయుడుకండ్రిగ, పూడి, పెన్నలపాడు, పెద్దకనపర్తి, పిల్లమేడు, పిల్లమేడు హరిజనవాడ, కాసారం, చియ్యవరం, చోడవరం, గుండేలిగుంట, గ్రామాల్లో అన్నదాతలు పంట పొలాల్లో నీళ్ళు చేరాయి. ఇక దళితవాడల్లో పరిస్థితి దయనీయంగామారింది. దళితవాడల్లో అడుగుపెడితే చిత్తడే చిత్తడి అన్నట్లుగా రోడ్లు మారాయి. ఇక చియ్యవరం సమీపంలో ఉన్న ఈదులకాలువ, చోవదరం సమీపంలో ఉన్న వాలగలమంద కాలువలో ఓమోస్తారుగా నీరు ప్రవహిస్తోంది. ఇక పెద్దకనపర్తి స్వర్ణముఖినదిలో నీరు పారుతోంది. ఇక సున్నపుకాలువ కూడా ఉండడంతో ఇక్కడ రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేదు. మండలంలో మొత్తం 104 చెరువులు ఉండగా వీటిలో 93మైనర్ ఇరిగేషన్, 11మీడియం ఇరిగేషన్ కింద ఉన్నాయి. వీటిలో 43 చెరువులు తెలుగుగంగ కాలువ నీటితో నిండుతున్నాయి. ఇక శ్రీకాళహస్తి మండలంలో మొత్తం 131 చెరువులు ఉన్నాయి.

**అస్తవ్యస్తంగా రోడ్లు..**

గ్రామాల్లో వర్షానికి అస్తవ్యస్థంగా మారాయి. ముఖ్యంగా దళిత వాడల్లో దయనీయ పరిస్థితి ఏర్పడింది. రోడ్లన్నీ బుదరమయంగా మారడంతో పాటు పెద్దకనపర్తి మార్గంలో రోడ్డు గుంతలమయం కాగా ఇదే మార్గంలో పంటపొలాలకు నీటిని అందించేందుకు పైపులతో ఏర్పాటుచేసిన కల్వర్టు మట్టివర్షానికి కొట్టుకుపోవడంతో ఈమార్గంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇక గుండేలి గుంట మార్గంలో కూడా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఇక చెరువుల పరిస్థితిని పరిశీలిస్తే గంగకాలువతో అనుసంధానం ఉన్న చెరువులన్నీ నీటితో నిండాయి. ఇక గంగకాలువకు అనుసంధానం లేని చెరువులు మాత్రం ఇప్పుడిప్పుడే నిండుతున్నాయి. గుండేలిగుంట చెరువులో కూడా నీరు చేరుతోంది. అయితే చెరువులో ఇష్టారాజ్యంగా మట్టిని టిప్పర్లతో తరలించడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

**సచివాలయాల్లోనే విఆర్ఓలు..**

సచివాలయాల్లోనే విఆర్ఓలు ప్రజలకు అందుబాటులో ఉండాలని తహశీల్దార్ సుధీర్‌రెడ్డి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విఆర్ఓలను మండల హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని వర్షాలకు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ సమాచారం అందించాలని తహశీల్దార్ తెలిపారు. ఎవరైనా అత్యవసర సమాచారం అందించాలంటే 9491077046 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

## ఐదుగురు విద్యార్థులు క్షేమమే!

### -నేడు తిరుపతికి

*తిరుపతి, నవంబర్ 13ప్రభాతవార్త:*

ఐదురోజుల క్రిందట తిరుపతి నగరంనుంచి అదృశ్యమైన ఐదుమంది విద్యార్థులు క్షేమంగానే ఉన్నట్లు తిరుపతి పోలీసులు కనుగొన్నారు. ఆ ఐదుమంది ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో ఉన్నారని ఆదివారం సమాచారం సేకరించి వారిని తిరుపతికి తీసుకువచ్చేందుకు తిరుపతి పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారు. అయితే గత బుధవారం తిరుపతిలో వారివారి ఇళ్ళ నుంచి ట్యూషన్‌కు బయటకు వచ్చిన ఐదుగురు 10వతరగతి చదువుతున్న వారే. చదువుకు భయపడి ఇళ్ళ నుంచి పథకం ప్రకారం పరారయ్యారా!వారిని ఎవరైనా ప్రలోభపెట్టి తీసుకెళ్ళారా!!అనేది విద్యార్థులు తిరుపతికి వస్తే పూర్తివివరాలు పోలీసులు వెల్లడించనున్నారు. ఇప్పటికే ఐదుమంది విద్యార్థుల అదృశ్యంపై తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి తీవ్రంగా పరిగణించారు. ఈ కేసును చేధించేందుకు నగర పశ్చిమ డిఎస్పీ నరసప్ప, పశ్చిమ పోలీసుస్టేషన్ సిఐ శివప్రసాద్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తుచేపట్టాయి. తప్పిపోయిన విద్యార్థులు ముగ్గురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. వీరంతా క్షేమంగానే ఉన్నారనే సమాచారం అందుకున్న తల్లిదండ్రులు కొంత ఊపిరిపీల్చుకున్నారు. పిల్లలు అదృశ్యమైన రోజు నుంచి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకునే అవకాశం ఉంది.

## కార్తీకమాసాన....

### మలయప్ప ఉభయదేవేరులకు విశేష అభిషేకం



తిరుమల, నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:

పవిత్రమైన కార్తీకమాసం ఆదివారం పుణ్యక్షేత్రం తిరుమలలోని వైభవోత్సవమండపంలో వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా మలయప్ప ఉభయదేవేరులకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. జీయ్యంగార్లు, ఆలయ అర్చకులు వేదోక్తంగా నిర్వహించగా, అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను వీనులవిందుగా ఆలపించారు.

## కలెక్టర్‌ను కలసిన మంత్రి రోజా



చిత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మంత్రి ఆర్కే రోజా ఆదివారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా మంత్రి ఆర్కే రోజా నగరి నియోజకవర్గ అభివృద్ధి పనులపై కలెక్టర్ హరినారాయణన్‌తో చర్చించారు. నగరి నియోజకవర్గ పరిధిలో కొన్ని కొత్తగా చేసిన పనుల ప్రతిపాదనలను మంజూరు చేయాలని ఆమె కలెక్టర్‌ను కోరారు. అలాగే ఇదివరకు చేసిన పనుల ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని వాటి స్థానంలో ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన పనులను మంజూరు చేయాలని కోరారు. నగరి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనకు సహకారం అందించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ ఇళ్ల పట్టాల సమస్య ఉందని దీన్ని సత్వరం పరిష్కరించి అర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలనుంచి అభివృద్ధి పనులకు సంబంధించి వచ్చిన ప్రతిపాదనలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వరం పరిష్కరించేందుకు చర్యలు

## భారీవర్షాలతో నెర్రి కాలువకు నీళ్లు

### మళ్లీ దెబ్బతిన్న రోడ్లు





తడ మండల పరిధిలో నెర్రి కాలువలో ప్రవహిస్తున్న నీళ్లు

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు

తడ, నవంబర్ 13 ప్రభాతవార్త

అల్పపీడనం ఆవర్తన ద్రోణి కారణంగా తడ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా భారీవర్షం కురిసింది. ఈ వర్షంతో కొన్ని గ్రామాలకు ప్రవహిస్తున్న నెర్రి కాలువలో నీళ్లు చేరాయి. అయితే కాళంగి నది, పాముల కాలువ, కరిపేటి కాలువలు మాత్రం ఇంకా నిండలేదు. మండలంలోని దాదాపు అన్ని చెరువులు కలుజులు పారడం లేదు. ఇదే వర్షం మరో రెండురోజుల పాటు కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో చెరువులన్నీ నిండుతాయని రైతులు నమ్ముతున్నారు. ఈ వర్షం ప్రభావం వల్ల మండల పరిధిలోని పలు గ్రామీణ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. తడ-శ్రీకాళహస్తి ప్రధాన మార్గంతో పాటు ఈ రహదారి మలుపు వద్ద రోడ్డు పరిస్థితి ఘోరంగా మారింది. పలు గ్రామాల ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లు, గ్రామీణ రోడ్లు పాడైపోయాయి. ఆదివారం ఉదయం ఇక్కడ 12.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఆదివారం కూడా తుపాన్ను ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తమయ్యారు.

## సూళ్లూరుపేటలో లోతట్టు ప్రాంతాలు జలమయం



సాయినగర్‌లో వర్షపు నీరు

సూళ్లూరుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సూళ్లూరుపేటలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. శనివారం కొంతమేర తగ్గినట్లు అనిపించిన వర్షం ఆదివారం ఉదయం నుంచి పెద్దఎత్తున కురవడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన సాయినగర్, గమండ్ల వీధి, బాపూజీ కాలనీ, నాగరాజపురం, ఇందిరానగర్, సోనియానగర్ ప్రాంతాల్లో వర్షపు నీటితో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లల్లోకి కూడా ప్రవేశించాయి. వాయుగుండం తీరం దాటినప్పటికీ భారీవర్షాలు కురుస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ముఖ్యంగా రోడ్డు లెవల్ కన్నా తక్కువగా ఉన్న ఇళ్లలోకి నీరు చేరుకుంటున్నాయి. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. లోతట్టు ప్రాంతమైన గమండ్ల వీధిలో ముఖ్యంగా వర్షపు నీరు పోయే మార్గం సక్రమంగా లేకపోవడంతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. గమండ్ల వీధి తదితర ప్రాంతాల నుంచి వచ్చే నీరు ఎర్రబాలెం చెరువులోకి పాతకాలంలో వెళ్లే విధంగా మార్గం ఉండేది. ప్రస్తుతం ఈ చెరువు వ్యవసాయానికి అనువుగా లేదంటూ ఆ చెరువు ప్రాంతంలోనే ఆర్డీఓ కార్యాలయంతో పాటు ఎఫ్‌ఎసీఎస్ భవనం నిర్మించారు. అలాగే డ్రైవర్స్ కాలనీ పేరుతో ఇళ్ల నిర్మాణంలోకి వచ్చాయి. ప్రభుత్వం ఇందులోనే అంబేద్కర్ భవన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ మట్టి పోసి లెవలింగ్ చేయడంతో గమండ్ల వీధి నుంచి వచ్చే నీరు ఇక్కడికి వెళ్లేందుకు కొంత కష్టంగా మారింది. దీనికితోడు చెరువులో ఆక్రమణల జోరు పెరిగిపోవడంతో గమండ్ల వీధి ప్రజలకు వర్షం కురిస్తే గండం తప్పేటట్లు లేదు. సక్రమమైన డ్రైనేజి నిర్మించి వర్షపు నీటిని వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గం చేపడితే సమంజసంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని ఈ ప్రాంతాల్లోనే కాకుండా వివిధ ప్రాంతాల్లో అస్తవ్యస్తమైన డ్రైనేజి వ్యవస్థ ఉండటంతో ప్రజలకు తంటాలు తప్పడం లేదు.

### ఉష్ణోగ్రతలు

13/11/2022



- తిరుపతి 24 డిగ్రీలు
- చిత్తూరు 25 డిగ్రీలు
- మదనపల్లి 20 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 25 డిగ్రీలు
- వెంకటగిరి 27 డిగ్రీలు
- గూడూరు 27 డిగ్రీలు

### బంగారం ధరలు

13/11/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,893

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,338

### కోడిగ్రుడ్ల ధరలు

13/11/2022



కోడిగ్రుడ్డు :రూ.5.50

1 డజను: రూ.66.00

## ఓటు బ్యాంకు దిశగా

# జనసేన నేతల్లో కానరాని వ్యూహం!?

ప్రభాతవార్త-తిరుపతి:

"ఉట్టికెక్కలేనమ్మస్వర్గానికి ఎగిరినట్లు" జనసేన పార్టీని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బలోపేతం చేసుకునే దిశగా ఆ పార్టీ నాయకులు అడుగులేయలేకపోతున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. 2014 ఎన్నికల్లో అప్పటి అవసరాలకనుగుణంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు కుదుర్చుకుని ఆ పార్టీ నేతలతో కలసి ఎన్నికల్లో మద్దతు తెలిపారు. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో రెండు మూడు స్థానాలు తప్ప మిగిలిన చోట్ల టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటై ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పాలన సాగించారు. ఆ ఐదేళ్ళు మద్దతుతోనే జనసేన నెట్టుకొచ్చింది. 2019 ఎన్నికల్లో టిడిపికి మద్దతు ఉపసంహరించుకుని జనసేన పార్టీ తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టింది. 14 నియోజకవర్గాల్లో కీలకమైన స్థానాలు తిరుపతి నుంచి చదలవాడ కృష్ణమూర్తి, చిత్తూరులో దయాకర్, పీలేరులో దినేష్, శ్రీకాళహస్తిలో వినూత, చంద్రగిరిలో సురేంద్ర, మదనపల్లిలో గంగారపు స్వాతి, పుంగనూరులో రామచంద్రయాదవ్, జిడి నెల్లూరులో డాక్టర్ యుగంధర్, కుప్పంలో వెంకటరమణ ఇలా పదినియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులను పోటీ చేయించింది. అందరూ డిపాజిట్లు కూడాకోల్పోయారు. ఆ తరువాత జనసేన అధినేత పవన్‌కల్యాణ్

### యువనేత కిరణ్‌రాయల్ అరెస్టు,విడుదల ప్రభావం చూపుతుందా!!

తిరుపతి, చిత్తూరుజిల్లాలో పలు దఫాలు పర్యటించినా పార్టీలో నేతలకు భరోసాకల్పించలేకపోయారనేది విమర్శలు. గత ఎన్నికల్లో పార్టీ తరపున పోటీచేసిన నాయకులు కూడా స్తబ్ధుగా ఉంటున్నారనేది సమాచారం. ఉమ్మడి జిల్లాలో తిరుపతికి చెందిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, యువనేత తిరుపతి నియోజవర్గ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, ఆయన అనుచరులు, శ్రీకాళహస్తి వినూత, మదనపల్లిలో రాందాస్‌చౌదరి మరికొందరు మాత్రమే చురుగ్గా వ్యవహరిస్తున్నారు. తిరుపతిలో చదలవాడ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇదే రీతిలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో జనసేనకు నాయకులు ఎవరనేది కూడా చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. యువనేత కిరణ్‌రాయల్ మాత్రం తమ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌పై అధికార పార్టీ నేతలు, మంత్రులు చేసే వ్యాఖ్యలపై ఘాటుగానే స్పందిస్తున్నారు. తన ఉనికితోబాటు పార్టీ ఉనికిని చాటుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజ వ్యాఖ్యలపై కిరణ్ చేసిన విమర్శలకు పోలీసు కేసు వరకు దారితీసింది. ఈ కేసులో రెండు రోజుల క్రిందట పోలీసులు అతనిని అరెస్టు చేయడంతో జనసేన పార్టీ వర్గాలు, అనుచరులు పెద్ద సంఖ్యలో నగరి పోలీసుస్టేషన్‌కు చేరుకుని కిరణ్‌కు మద్దతుగా నిలిచారు. ఈ కేసులో పోలీసులు అరెస్టుచేసిన కిరణ్‌రాయల్‌కు కోర్టు బెయిల్ మంజూరుచేయడంతో ఆయన బయటకు వచ్చారు. ఇదీ ఎంతవరకు ఆ పార్టీ వర్గాలకు దోహదపడుతుందనేది చర్చనీయాంశంగా మారింది. అయితే అధికార పార్టీ నిర్వాకంతో జనసేన, కిరణ్ రాయల్ రాజకీయంగా ఎదుగుదలకు మరింత కలసి వచ్చిందనే రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు.

## స్వర్ణముఖినదిలో పెరిగిన ప్రవాహం

### -భక్తుల పరవశం



శ్రీకాళహస్తి, నవంబర్ 13 ప్రభాతవార్త

శివయ్య చెంత ఉన్న పరమపవిత్ర స్వర్ణముఖినదిలో నీటి ప్రవాహం పెరిగింది. గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకారణంగా నదిలో నీరుచేరిన విషయం విదితమే. అయితే వాతావరణశాఖ ఈనెల 11,12వతేదీల్లో వాయుగుండం తుఫానుగా మారుతుందని పేర్కొనడంతో శుక్రవారం రాత్రి నుంచి శ్రీకాళహస్తి, ఏర్పేడు, తిరుపతి, రేణిగుంట ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఆదివారం నదిలో ప్రవాహం ఎక్కువైంది. అంతేకాకుండా గంగమ్మకు పలువురు మహిళలు స్థానిక ముత్యాలమ్మగుడివీధిలో ఉన్న గేట్ల వద్దకు చేరుకుని స్వర్ణమ్మ ప్రవాహాన్ని చూసి ఆనందిస్తున్నారు. మరికొందరు మహిళలు స్వర్ణమ్మకు హారతులిచ్చి పసుపుకుంకుమ సమర్పిస్తున్నారు.

# ఏ జన్మపుణ్యమో కుప్పం కుటుంబం లభించింది ..రుణపడి ఉంటా

## - ఎమ్మెల్సీ భరత్





కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త

తనకు ఏ జన్మపుణ్యమో కుప్పం నియోజకవర్గం కుటుంబం లభించిం దని తాను కుప్పం ప్రజలకు రుణపడి ఉంటానని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్జె భరత్ పేర్కొన్నారు. ఆదివారం కుప్పం మున్సిపాలిటీ, కుప్పం మండల కార్యాలయం, శాంతిపురం, రామకుప్పం, గుడుపల్లె మండలాల్లో ఎమ్మెల్సీ భరత్ జన్మదిన వేడుకలను వైకాపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు, నేతలకు పంచారు. కుప్పం మున్సిపాలి టీలో పలుచోట్ల మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ నేతృత్వంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహిం చడం ఆనందంగా ఉందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపిలు రెడ్డెప్ప, మిథున్రెడ్డి, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు సహకారంతో కుప్పాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసు కెళ్తామన్నారు. కుప్పం నియోజకవర్గం లో వైకాపా బలోపేతానికి మరింతకృషి చేస్తా నన్నారు. కాగా ఉదయం నుంచే ఎమ్మెల్సీ భరత్ఇంటివద్ద తాకిడి కన్పించింది. కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్ తదితరులు ఎమ్మెల్సీ భరత్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. మండల కార్యాల యంలో ఎంపిపి అశ్విని మురుగేష్ నేతృత్వంలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో ఎంపి రెడ్డెప్ప, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, రాష్ట్ర వన్నియకు లక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, కుప్పం పరిశీలకుడు రెడ్డెప్ప, వన్నియకులక్షత్రియ సంఘ అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి విజయ్ కుమార్, నేతలు సిపి మనోహర్, ప త్రాల ముని రత్నంసింగిల్విండో ఛైర్మన్ తిమ్మోజి గౌడు, మున్సి పల్ కౌన్సిలర్లు, ఎంపిడిఒ జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

**రామకుప్పం :** చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ జన్మదిన వేడుకలను రామకుప్పంలో వైకాపా నేతలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. కుప్పం అభివృద్ధికి ఎమ్మెల్సీ భరత్ చేస్తు న్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్రెడ్డి, మండల కన్వీ నర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు కేశవరెడ్డి, నారాయణస్వామి, యశ్వంత్రెడ్డి, జనార్ద న్రెడ్డి, కృష్ణప్రసాద్, శ్రీనివాసులు, అప్పి, మురళి, రాజగోపాల్ పాల్గొన్నారు.

## నేడు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతిచే స్వధర్మవాహిని యాత్ర

కాణిపాకం, నవంబర్ 13 ప్రభాతవార్త:



హిందూ సంస్కృతి సంప్రదాయా లను, ఆలయ వ్యవస్థలను పటి ష్టం చేయడంలో భాగంగా శ్రీశార దాపీఠం అంతర్భాగమైన స్వధర్మ వాహిని ద్వారా ధర్మ సంస్థాపనకై స్వాత్మానందేంద్ర సరస్వతి స్వా మివారిచే సోమవారం కాణిపా కం నుండి స్వధర్మవాహిని ప్రచారయాత్ర ప్రారంభించను న్నట్లు ఏపీ బ్రాహ్మణ సేవాసమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కాణిపాకం లక్ష్మీ నారాయణ శర్మ, కాణిపాకం ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్రెడ్డి, ఈఓ రాణాప్రతాప్లు తెలిపారు. ఈనెల 14 నుండి డిసెంబర్ 12 వరకు రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలు, కర్నాటక, తెలంగాణా రాష్ట్రాలలోని కొన్ని జిల్లాలో ఈ ప్రచార యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈయాత్రను మొట్టమొదటిగా సోమవారం కాణిపాకం నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారు మధ్యాహ్నం కాణిపాకం చేరుకుని స్వామివారిని దర్శించుకుని యాత్రను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే సాయంత్రం 6 గంటలకు ఆలయ మండప ప్రాంగణంలో స్వామీజీచే విశేష పీఠార్చన చేయనున్నట్లు తెలిపారు. ఇదిలా వుండగా ప్రతిరోజూ స్వామీజీ యాత్ర పర్యటనలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగములు, ఆలయాల సందర్శనలు, విశేషంగా పీఠార్చనలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈపీఠార్చనలను తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని లక్ష్మీనారాయణ శర్మ, మోహన్రెడ్డి, రాణాప్రతాప్లు తెలిపారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన బలిజలు.



బంగారుపాళ్యం నవంబర్ 13 ప్రభాతవార్త :

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మండలంలోని బలిజ కుల స్థులు ఆదివారం తిరుపతి మంత్రి స్వగ్రహంలో కలిసారు. మండ లంలోని అధికశాతం బలిజ కులస్థులు వైకాపా పార్టీలో ఉన్నారని మంత్రికి తెలిపారు. వైకాపాలో ఉన్న బలిజ కులస్థులు జనసేన నాయకులతో ఉన్నారని కొందరు మంత్రి దృష్టికి తీసుకెళ్ళడం భావ్యం కాదన్నారు. ముఖ్యంగా సంక్రాంతి పల్లి, చీకూరుపల్లి, గుండ్లకట్టమంచి పంచాయతీల పరిధిలో వున్న బలిజ కులస్థులు వైకాపాలోనే ఉన్నారని తెలిపారు. మండలానికి విచ్చేయాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసినవారిలో జాల్లా లీగల్సెల్ అధ్యక్షులు తోటా పురుషోత్తం, పారిశ్రామికవేత్త కోడి విధ్యాసాగర్, మాజీ సర్పంచులు, శ్రీనివా సులు, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ

– శిలాఫలకంలో సర్పంచ్ పేరులేదని ఎమ్మెల్యేను నిలదీత

పెద్దపంజాణి నవంబర్ 13 ప్రభాతవార్త :

పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేటలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవన ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ తలెత్తింది. మండలంలోని శివాడి, శంకర్రాయలపేట ఇరు పంచాయతీలకు సంబంధించి శంకర్రాయలపేటలో నూతనంగా రైతుభరోసా కేంద్రాన్ని నిర్మించారు. ఈ కేంద్రాన్ని ఆదివారం ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వేంకటేగౌడు ప్రారంభించారు. ఈ మేరకు రైతుభరోసా కేంద్రం శిలాఫలకంలో శివాడి టీడీపీ సర్పంచ్ లలితమ్మ పేరును వేయకపోవడంతో ఆమె తక్షణం స్పందించి ఎమ్మెల్యేను నిలదీయగా తక్షణం ఎమ్మెల్యే ఆమె పేరుపై మరో శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేశారు.

# సంక్షేమపథకాల్లో సీఎం జగన్ది చెరగని సంతకం

## - ఎంపీ రెడ్డెప్ప.

పెద్దపంజాణి నవంబర్ 13 ప్రభాతవార్త :

రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు సంక్షేమ పథకాలను 98 శాతంకు పైగా అమలు చేసి పేదల గుండెల్లో చెరగని ముద్రవేసారని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప పేర్కొన్నారు. ఆదివారం శంకర్రాయలపేట పంచాయతీ కేంద్రంలో ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు(వాసు) పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడు గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. శంకర్రా య లపేటలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడు ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం మూడున్నర ఏళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గడప



గడపకు వెళ్ళి ప్రజలకు వివరించి సుమారు 302 గృహాలను సంద ర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను నేరుగా లబ్దిదారులకు అందజేశారు. స్థానిక సర్పంచ్ హరినాథ్ ఆధ్వర్యంలో అధికారులు పార్టీనాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ ఛైర్మన్ శ్రీని వాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడలను ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ ఛైర్మన్ హేమంత్ కుమా ర్ రెడ్డి , ఎంపీపీ రెడ్డెప్ప. జెడ్పీటీసీ సుష్మాబాగారెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు శంకరప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి, జిల్లాకార్యదర్శులు తమ్మిరెడ్డి, సుహేబ్, నాయకులుఅమర్నాథ్రెడ్డి, రాజారెడ్డి, నాగశంకర్రెడ్డి, శంక ర్రెడ్డి, తుర్లపల్లిసర్పంచ్ మురళి, ఏఎంసీ డైరెక్టర్ సురేష్, వైస్ ఎంపీపీ జిడి.బాబు స్థానిక నేతలు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఎపిడిసిసిబి యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా రెడ్డెప్ప

చౌడేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త



ఎపి సహకారకేంద్ర బ్యాంకు ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా చౌడేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లికి చెందిన డి.రెడ్డెప్పను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఆయన తెలి పారు. పట్టణంలోని అంబేద్కర్ భవన వ్యవస్థాపకుడే కాకుండా చౌడేపల్లి అంబేద్కర్గా రెడ్డెప్ప వున్నారు. రాష్ట్రస్థాయి పదవి వరించినందుకు స్థానికులు బ్యాంకు రెడ్డెప్పను అభినందిస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న ఆర్డీఓ రామక్రిష్ణారెడ్డి

–టేబుల్ టెన్నిస్లో ద్వితీయ స్థానం



పలమనేరు, నవంబర్ 13, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియూషన్ రాష్ట్ర స్థాయి క్రీడలు గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో న్విహించారు. ఆదివారం నిర్వహించాన క్రీడా పోటీలలో పలమనేరు ఆర్డీఓ రామక్రిష్ణరెడ్డి రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్లో ద్వితీయ స్థానం సాధించారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. టేబుల్ టెన్నిస్లోఆర్డీఓ రామక్రిష్ణారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు.

## ఎమ్మెల్సీ భరత్చే 50మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ

కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త



అర్హులైన పేదలకందరికీ తప్పక సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగిస్తామనిచిత్తూరుఎమ్మెల్సీ, జిల్లావైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. ఆదివారంమున్సిపల్రెండోవార్డులో యాభై మం ది లబ్దిదారులకు ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, కౌన్సిలర్మునిరాజులు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే వినతులను తప్పక పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## నేడు వాల్మీకి కమ్యూనిటీ భవనం పనులు ప్రారంభం

కుప్పంరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త

కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల సమీపంలో సోమవారం వాల్మీకి కమ్యూనిటీ భవనం పనులను రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నాగభూషణమ్మ సుబ్బరాజులు, కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఈశ్వర్లచే చేపట్టనున్నట్లువైకాపాకార్యాలయంఒప్రకటనలోపేర్కొంది. ఈకార్యక్రమానికిజిల్లావైకాపా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు హాజరవుతారని, వాల్మీకి కులస్తులు, వైకాపా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## వానగుట్టపల్లి సెగ్మెంట్ అభివృద్ధికి సహకారం

కుప్పంరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త



వానగుట్టపల్లి ఎంపిటిసి సెగ్మెంట్ అభివృద్ధికి తమవ ంతు సహకారం అందిస్తామనిచిత్తూరు ఎమ్మె ల్సీ, జిల్లావైకాపా అధ్యక్షుడు కెఆర్జె భరత్ పేర్కొ న్నట్లుఎంపిటిసి గాంధీ తెలిపారు. ఆదివారం ఆయన ఎమ్మెల్సీ భరత్జన్మదినం సందర్భంగా కలసి ఘనంగా సత్కరించారు. భవిష్య త్తులోఎమ్మెల్సీ మరిన్నిఉన్నతపదవులుచేపట్టాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఎమ్మెల్సీ భరత్ జన్మదిన వేడుకలు

శాంతిపురం, నవంబర్ 13 ప్రభాతవార్త



చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ జన్మదిన వేడుకలను శాంతిపురంలో ఘనంగా నిర్వ హించారు. ఎస్ఎల్వి కళ్యాణ మండపంలో వడ్డెర కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ పెద్దన్న అధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం రాళ్లబూదుగూరు, ఏడో మైలు, శాంతిపు రంలో జన్మ దిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధం కోదండరెడ్డి, దండపాణి, చక్రపాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పెన్నక్క చెరువుకు జలకళ

కోట, నవంబర్ 13 ప్రభాతవార్త

గూడూరు డివిజన్ పరిధిలోనే అతి పెద్ద చెరువైన కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెంలో ఉన్న పెన్నక్క చెరువుకు జలకళ వచ్చింది. ఇటీవల నుంచి కురుస్తున్న వర్షాలకు పెన్నక్క చెరెవుకు క్రమేణా నీళ్ల చేరుతున్నాయి. శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చల్లా కాలువ నుంచి పెన్నక్క చెరువుకు వెళ్లే కాలువలో నీళ్ల మరింత దూకుడుగా పోతున్నాయి. ఈ చెరువు ఆధారంగా నెల్లూరుపల్లి కొత్తపాలెం, చెందోడు, చిట్టేడు, చంద్రశేఖరపురం, అగ్రహారం, వల్లిపేడు, అన్నంబాక, చిట్టేడు తదితర గ్రామాల రైతులు పంటలు పండించుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పెన్నక్క చెరువుకు నీరు చేరుతుండటంతో ఆయాగ్రామాల ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వాటంబేడు వీధి భాగోతం కళాకారులతో

సంఘం ప్రతినిధుల సమావేశం



తడ, నవంబర్ 13 ప్రభాతవార్త

తడ మండలం వాటంబేడు కుప్పానికి చెందిన వీధి భాగోతం కళాకారులతో ఆంధ్రప్రదేశ్ జానపద వృత్తి కళాకారుల సంఘం ప్రతినిధులు సమావేశమ య్యా రు. వాటంబేడు కుప్పానికి చెందిన జాలర్లు తమిళ భాషలో కృష్ణపట్నం నుంచి చెన్నపట్నం దాకా వివిధ గ్రామాల్లో వీధి భాగోతాలు వేస్తున్నారు. వీరి గురించి ఇటీవల 'వార్త' దినపత్రికలో కథనం వచ్చింది. తెలుగు నేలపై నుంచి తమిళనాడులో కూడా వీరు తమ వృత్తి కళను ప్రదర్శిస్తున్నారు. దీనితో సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ జానపద వృత్తి కళాకారుల సంఘం ప్రతినిధులు వీరి సమస్యలు విన్నారు. గుర్తింపు కార్డులు ఇప్పించడంతో పాటు ప్రభుత్వ పింఛన్ వంటివి అందేలా చూస్తామని కళాకారుల జిల్లా ఉపాధ్యక్షుడు కెవి మునెయ్య తెలిపారు. భాగోతం కళాకారుల సమస్యలు, డిమాండ్ల గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. తడ మండల డప్పు కళాకారుల ప్రధాన కార్యదర్శి దూడల రఘు, అంబేద్కర్ సేవాసమితికి చెందిన పిట్ల చిన్న, ఎన్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. వీరితో వీధి భాగవత కళాకారులు గురునాథం, అంకయ్య, ముత్తు, కోదండం, రవి తదితరులు తమ సమస్యల గురించి వివరించారు.

## నిరుపయోగంగా చెత్త నుండి సంపద కేంద్రాలు

–కోట్లాది రూపాయలు వృధా



వెంకటగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చెత్త నుండి సంపద కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. వెంక టగిరి మండలంలోని 20 పంచాయతీల్లో నిర్మించిన చెత్త నుండి సంపద కేంద్రాలను ఎవ్వరు ఉపయో గించడంలేదు. మూడు లక్షల రూపాయలతో పంచా యతీ కే ంద్రాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను నిర్మించారు. చెత్త, ఎరువును వేసి వర్మికంపోస్టు ఎరువును తయారు చేస్తారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన చెత్త నుండి సంపద కేంద్రాలు నిధులు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి. అయితే వీటిని వినియోగించే వారు లేకుండా పోయారు. చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు నిరుయోగంగా మారడంతో ఇవి పాడవుతున్నాయి. ప్రభుత్వం చెత్త నుండి సంపద కేంద్రాలను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తే వీటినిగ్రామాల్లో వినియోగించు కోవడంలేదు. కొన్ని గ్రామాల్లో పశువుల పాకగా మారాయి. ఉన్న తాధికారులు చర్యలు తీసుకొని చెత్త నుండి సంపద కేంద్రాలను వినియోగం లోకి తీసుకొని రావాలని స్థానికులు కోరుతున్నారు.

## భారీ వర్షాలకు చిద్రమైన కాకివాకం రోడ్డు



వాకాడు, నవంబర్ 13, ప్రభాతవార్త

వాకాడు మండలం తీర ప్రాంత గ్రామాలలో భారీ వర్షాలకు రోడ్లు చిద్రమై బాగా దెబ్బతిన్నాయి. మండల పరిధిలో కాకివాకం రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఆ మార్గంలో రవాణా సౌకర్యం స్తంభించి పోయింది. ఆదివారం ఎడతెరపిలేని భారీ వర్షం రావడం వలన కాకివాకం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పులికాట్ సరస్సులో వర్షపు నీటితో నిండిపోయినది. కాకివాకం పంబలి, పులిం జేరిపాలెం, శ్రీనివాసపురం గ్రామాలకు రవాణా సౌకర్యం సంభవించింది. ఆ ప్రాంత గ్రామస్తులు ఇతర ప్రాంతాలకు వచ్చే అవకాశాలు లేవు. ప్రతి ఏడాది భారీ వర్షాలు, వరదలు సంబంధించినప్పుడు ఆ ప్రాంత ప్రజలు పడే అవస్థలు వర్ణనాతీతం, ఎన్నో ఏళ్లగా వున్నా తీర ప్రాంత గ్రామస్తులు వర్షాలు, వరదలు వచ్చినప్పుడు వారు ఏలాంటి ఇబ్బంది పడకుండా వారికి ప్రత్యామ్నాయ రోడ్డు, మౌలిక సదుపాయాలు త్వరతగతినా ప్రజాప్రతినిధులు అధికారులు ఏర్పాటు చేయాలని తీరప్రాంత గ్రామస్తులు కోరారు.

## వాకాడులో రోడ్లు డ్రైనేజీలు అస్తవ్యస్తం

వాకాడు, నవంబర్ 13, ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో ఆదివారం నుండి కురుస్తున్న భారీ వర్షాలు పడ డంతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీలు మురికి కంపుతో అస్తవ్య స్తంగా మారాయి. మండలంలోని కురుస్తున్న భారీ వర్షాలకు డ్రైనేజీలు వీధులు జల దిగ్బంధానికి గురైంది. దాదాపు మండలంలోని అన్ని గ్రామాలలో వర్షపు నీటితో నిండిపోయి. రహదారులు కనబడడం లేదు. వర్షపు నీటిని నిండిన రహదారులు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో డ్రైనేజీ కాలువలు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రోడ్లు మీద చెత్త చెదారంతో మురికి వాసనతో వర్షపు నీరు చేరడంతో గుంటల్లో ఏర్పడి చెత్త నిలవ ఉండడంతో దోమలు ఇస్తారగా ఉన్నాయి. ఈ విషపూరిత దోమల వలన పలు వ్యాధులు సంభవించే అవకాశాలు ఉండటం వల న, ప్రజలు బాధ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనావాస ప్రాంతాలలో పందులు, తిరగడం వల్ల పలు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎడతెరపని వర్షం పడటంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మధ్య మధ్యలో చలిగాలులు విస్తారంగా ఉన్నాయి.



ప్రభుత్వ అధికారులు పంచాయితీ పాలకలు స్పందించి ఆయా పంచా యితీ గ్రామాలలో అంటువ్యాధులు ప్రజలకుండా, దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## ఎడతెరిపి లేని వర్షం



కోట, నవంబర్ 13 ప్రభాతవార్త

కోట పట్టణంలో గత రెండురోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం రాత్రి నుంచి వర్షం మరింత ఎక్కువై ఆదివారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తుం డటంతో కోట, విద్యానగర్, చెందోడు, గూడలి, ఊనుగుంటపాలెం, నెల్లూరుపల్లి కొత్తపాలెం తదితర గ్రామాల్లో వీధులన్నీ జలమయం అయ్యాయి. చెందోడులో శ్రీదేవి అనే మహిళ ఇంట్లోకి వర్షపు నీరు చేరింది. చెందోడు లోని అన్ని వీధులు జలమయమయ్యాయి. వర్షం కాసేపు కూడా ఆగక పోవడంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రాలేకపోయారు. మరోపక్క మూగజీవాలను ఇళ్ల దగ్గరే కట్టేసుకొని బయటకు పంపలేకపోతున్నారు.

## నాగరాజపురంలో ఎయిడ్స్పై అవగాహన

సూళ్లూరుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త




సూళ్లూరుపేటలోని నాగరాజపురంలో నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్పై ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయి డ్స్, సుఖ వ్యాధులు రాకుండా ఉండా లంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకో వాలనే అంశంపై ప్రజలకు పాటల ద్వారా, ప్రసంగాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ సంస్థకు చెందిన కె.బాలాజీ, కె.మంజుల, శ్రీవల్లిక, మరియమ్మ, తులసి, పూజా, నందిని, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## వర్షం.. అన్నదాతల్లో హర్షం

కోట, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో కురుస్తున్న వర్షం రైతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. వరినార్లు పోసుకోవడానికి దుక్కులు దున్నుకోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో ఈ వర్షం రైతుల్లో మరింత ఆనందాన్ని నింపింది. ఇప్పటికే చాలా గ్రామాల్లో రైతులు వరి నారుమడులు పోసుకొని వరుణుడి కటాక్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఈనేపథ్యంలోవర్షకురవడంతోఇకవరినాట్లువేసుకోవచ్చని రైతులు భావిస్తున్నారు. కొక్కుపాడు, వంజివాక, తిన్నెలపూడి గ్రామాల్లో రైతులు వరినాట్లు వేసుకొని ఉన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

గంగవరం, నవంబరు 13, ప్రభాతవార్త :

గుట్టుచప్పుడు కాకుండా అక్రమమద్యంను విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఆదివారం ఉదయం ఉన్నపళంగా పట్టుకొని అరెస్టు చేసినట్లు పలమనేరు ఎక్సైజ్ ఎస్ఐ రామదాసు తెలిపారు. మేలుమాయి పంచాయతీ చిన్నమనాయనిపల్లె గ్రామానికి చెందిన బుడిడ్డుగౌడు కుమారుడు బి సుబ్రమణ్యంగౌడు(36) అనే వ్యక్తి కర్ణాటక మద్యంను తక్కువ ధరలకు కొనుగోలు చేసి అధిక లాభాలకు గ్రామంలో, అప్పినపల్లె క్రాస్లో ప్రతిరోజు నిత్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో అందిన సమాచారం మేరకు తమసిబ్బందితో నిఘా పెట్టి ఆదివారం ఉదయం కర్ణాటక మద్యంను విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకుని అతని వద్ద నుండి 50 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించినట్లు ఆయనతెలిపారు.

## కారు ఢీకొని వృద్ధురాలు మృతి

గంగవరం, నవంబరు 13, ప్రభాతవార్త :

మండలంలోని కీలపట్ల గ్రామానికి చెందిన శ్రీ కోనేటిరాయ స్వామి ఆలయంలో గుమస్తాగా పనిచేస్తున్న మునివెంకట కుమారుడు పవన్కుమార్(20) అనే యువకుడు కొత్తగా కారు డ్రైవింగ్ నేర్చుకోవడానికి గ్రామంలోని వీధులలో నడుపుతుండగా కీలపట్ల హరిజనవాడకు చెందిన మునెమ్మ(76) అనే వృద్ధురాలు బ్రాహ్మణవీధిలో పక్కన నడుచుకుంటూ వస్తుండగా కారును నడుపుకుంటూ వస్తున్నపవన్కుమార్ వృద్ధురాలిని డీకొన్నాడు. స్థానికులు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మినరల్ దోపిడీ!



ఓజిలి, నవంబరు 13 ప్రభాతవార్త:

ఆరోగ్యం పేరిట జనుల గొంతులో గరళం నింపేస్తున్నారు. నిబంధనలకు నీళ్లొదిలిన నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒకప్పుడు బావులు, చెరువులు, నదుల్లో నీటిని తాగడానికి వినియోగించి ప్రజలు ఆరోగ్యంగా ఉండేవారు. ప్రస్తుతం కాలం మారి మినరల్ వాటర్ పేరుతో నీటి వ్యాపారాలు కనీవినీ ఎరుగని రీతిలో ఊపందుకున్నాయి. నీటి వ్యాపారం పేరుతో కాసుల వేటలో నిమగ్న మయ్యారు. ఫలితంగా ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రశ్నించాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉండడంతో వీరి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓజిలి మండల కేంద్రంలోని రాజుపాళెం, మాన మాల, పెద్దపరియ, కురుగొండ, చిలమను చేను, ఆరిమేనుపాడు తదితర గ్రామాల్లో విచ్చలవిడిగా వాటర్ప్లాంట్లు పుట్టగొడుగుల్లా ప్లాంట్లు వెలిశాయి. ప్రజలంతా మినరల్ వాటర్ ప్లాంట్లపై వైపు పరుగులు తీస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న వ్యాపారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారు. ఆ నీటిని తాగిన ప్రజలు వారికే తెలియకుండా అనారోగ్యం పాలవుతున్నామని ప్రజలు అంటున్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించడం తో పాటు ఐఎస్ఐ సర్టిఫికెట్ తప్పని సరిగా ఉండాలని. ప్లాంట్ల్లో ఫార్మాసిస్ట్లు ఇతర సిబ్బంది ఉండాలి. వారికి ప్లాంట్ యజమానులే ఆరోగ్య పరీక్షలు చేయించాలి. నీటిలో మినరల్ ఎంత శాతం ఉన్నాయో ఫార్మాసిస్ట్ నిర్ధారణ చేయాలి. నీటిలో లవణాలు, ఖనిజాలు, సరైన మోతాదులో ఉంటేనే విక్రయించాలి. అయితే మండలంలోని అనేక ప్లాంట్లు పార్మాసిస్ట్లు లేరు. ప్రజల ఆరోగ్యం కాపాడే ప్రభుత్వ అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి పెట్టాలని మండల ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని ఏమైనా అనుమతి లేని ప్లాంట్లకు అధికారులు కళ్లెం వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**పోటా పోటీ వ్యాపారం**

మినరల్ వాటర్కు డిమాండ్ ఎక్కువ ఉండడంతో ప్రతి వీధికి ఒక్కో ప్లాంట్ తయారు చేసి పోటా పోటీగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇక నీటిసరఫరా లోనూ దోపిడీ కనిపిస్తుంది. ప్లాంట్కి వెళ్లి తీసు కుంటే 20 లీటర్ల బాటిల్కు 15 రూపాయలు వసూలు చేస్తున్నారు. అదే 20 లీటర్ల బాటిల్ డోర్ డెలివరీచేయాలంటే 30 రూపాయలు వసూలుచేస్తున్నారు. ఇక ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ అనేది ఉంటే ఒక్కో ఫ్లోర్కు ఒక్కో ధర నిర్ణయిస్తూ మొత్తంగా 5 నుంచి 30 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఉండాలి**

మినరల్ వాటర్ ప్లాంట్పేరుతో దోపిడీ కొనసాగుతుంది. మినరల్ వాటర్ కాకుండా కేవలం శుద్ధి చేసిన నీటిని విక్రయిస్తున్నారు. ఐదు రూపాయలకు 20 లీటర్ల వాటర్ క్యాన్ ఇవ్వాల్సి ఉండగా రూ.15 రూపాయల నుంచి 30 వరకు వసూలు చేస్తున్నారు. కూల్వాటర్ టీన్కు 45 రూపాయలుపైగా ఉంది. వాటర్ ప్లాంట్ నాణ్యత ప్రమాణాలు పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

### మంత్రి ఆర్.కె.రోజా



సచివాలయ నూతన భవనం ప్రారంభిస్తున్న మంత్రి రోజా

నగరి, నవంబరు 13 ప్రభాతవార్త :
ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. ఆదివారం మండలంలోని తెరణి గ్రామంలో రూ. 35 లక్షల వ్యయంగా నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల చెంతకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డికే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు, సేవలు గ్రామాల్లో వారి చెంతనే అందుతున్నాయన్నారు. సచివాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకఉ సచివాలయ సిబ్బంది అందుబాటులో వుంటూ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.సెల్వ మణి, మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరక్టర్ చంద్రారెడ్డి, ఎంపిపి భార్గవి, వైస్ ఎంపిపిలు కన్నియప్ప, వెంకటలక్ష్మి, పిఎసిఎస్ ఛైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్బికె ఛైర్మన్ బుజ్జిరెడ్డి, సర్పంచ్ నిర్మల డింపుల్, ఎంపిటిసి ఏసుపాదం, నాయకులు భాస్కర్‌రెడ్డి, జయరామన్, మోహన్‌రాజ్, సురేష్, బాలచందర్, రవికుమార్, సుబ్రమణ్యం, వినోద్, నాగవేలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష

పుత్తూరురూరల్, నవంబరు 13 ప్రభాతవార్త:
ప్రభుత్వ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష అని ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడక్కుండానే సంక్షేమ పథకాలను అందించారని, ఆయనను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని మంత్రి రోజా అన్నారు. ఆదివారం పుత్తూరు మండలంలోని పరమేశ్వరమంగళం పంచాయతీలోని కైలాసపురం, జయరాణిపురం, కూర్మానికండ్రిగ, ఎన్‌టీఆర్ కాలనీ గ్రామాల్లో మంత్రి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా...లేదా ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించి రుణం తీర్చుకోవాలని కోరారు. ఎంపీపీ మునివేలు, ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌యాదవ్, ఎంపీటీసీ శ్రీజ, సర్పంచ్‌లు మల్లిక, కుమార్, నాయకులు హరీష్, రాజా, నరసింహులు, అనిల్, బుజ్జి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## దుముకుతున్న కోన జలపాతాలు



నారాయణవనం, నవంబర్ 13 ప్రభాతవార్త :
బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్‌తో మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో కైలాసనాథకోన, సింగిరికోన, మూలకోన జల పాతాలు సుమారు 20 అడుగుల ముందుకు వచ్చి దుముకుతున్నది. శుక్ర, శని, ఆదివారం కురుస్తున్న వర్షంతో జలపాతం ఉధృతంగా ప్రవహించడంతో పర్యాటకులు జలపాతంలో స్నాన ం చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. నడింకోన, సింగిరికోనలోను జలపాతం ఉధృతంగా ప్రవహిస్తున్నది. కార్తీక సోమవారాలు కావడంతో భక్తుల సందడి ఏర్పడింది.

## బోయకొండపై తరగని భక్తుల రద్దీ



బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 13 ప్రభాతవార్త
శక్తిక్షేత్రం బోయకొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం కొండదినం కావడంతో రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలిరావడంతో అమ్మవారి కొండ భక్తజనసంద్రమైంది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, వేదపండితులు వేకువజామునే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో రద్దీగా కనిపించాయి. విశేష సంఖ్యలో వచ్చిన యాత్రీకులకు ఆలయ ఛేర్మన్ మిద్దింటి శంకరానారాయణ, ఇఓ చంద్రమౌళి, అధికార, సిబ్బంది సేవలందించారు.

## కోవూరులో వెలసిన కాశీవిశ్వనాధస్వామికి పట్టువస్త్రాలు..



శ్రీకాళహస్తి, నవంబర్ 13 ప్రభాతవార్త
పశ్చిమగోదావరి జిల్లాలోని కోవూరు గ్రామంలో వెలసి ఉన్న అన్నపూర్ణాదేవి సమేత కాశీవిశ్వనాధస్వామి దేవాలయంలో శ్రీకాళహస్తీశ్వరాలయ స్వామిఅమ్మవార్ల దేవస్థానం సహకారంతో కాశీవిశ్వనాధస్వామికి శాస్త్రోక్తంగా, వేదమంత్రాలతో దివ్యకళ్యాణోత్స వ మహోత్స వాన్ని సంప్రదాయ బద్దంగా వైభంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటివనితి, జిల్లా కలెక్టర్‌మాధవిలత, శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు కొండూరుసునీత, లక్ష్మిలు విచ్చేసి పట్టువస్త్రాలను సమర్పించారు. వీరికి ఆలయ ఛైర్మన్ సత్యనారాయణ, మరియు శ్రీహరిరావు(నాని) సాహిత్‌లు స్వామివార్ల కళ్యాణోత్స వాన్ని ఆలయపండితులుచే వేదమంత్రాలు పఠిస్తుండగా కళ్యాణోత్స వాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరాలయఅర్చకులు సాయిస్వామి, వెంకటసురేష్, వేదపండితులు ఆంజనేయశర్మ, శ్రీనివాసశర్మ, రాఖీస్వామి, ఆలయాధికారులు లోకేష్, సుబ్రమణ్యం, మరియు నందామెడికల్ నరసింహరాజు, న్యాయవాది లక్ష్మిపతి, పియంచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన, కుంకుమార్చనలు

### కుంకుమ వితరణ ఇచ్చిన దాతలు



శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే స్వామికు లక్ష బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఓ వైపు జోరున వర్షం కురుస్తుంటే భక్తులు లేక్క చేయక హాజరయ్యారు. ఆలయంలోని అలంకార మండపంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహాచరులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబుల పర్యవేక్షణలో కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలంంకార మండపాన్ని చక్కగా పూల సోబగులు కల్పించారు.ఇట్టే ఆకట్టుకునే టట్లు తీర్చి దిద్దారు.ఈ సందర్భంగా కాకినాడకు చెందిన జోగా పోలయ్య కుటుంబసభ్యులతో హాజరై 400 కిలోల నాణ్యమైన కుంకుమను అందించారు.సేవల్లో వారు కూడా పాల్గొన్నారు.ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ స్థానం కుటుంబం నుంచి అచ్చితా గురుకుల్, ఆలయ ఉప ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్, పారోహితులు అర్ధగిరి, వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా మొదటి పూజలు అందించారు.ఈ కార్యక్రమాల్లో కొండూరు సునీత, నరసింహారాజు(నంద)చింతామణి పాండు,జూలుగంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ముంచెత్తిన వాన: జలమయమైన శ్రీకాళహస్తి

## అధికారుల పరుగులు: మున్సిపల్ సిబ్బంది తిప్పలు



శ్రీకాళహస్తి, నవంబర్ 13 ప్రభాతవార్త
తిరుపతి జిల్లా తూర్పు మండలాలలో తుఫాను వానలు కురుస్తున్నాయి. ఎటు చూసినా నీళ్ళు అన్నట్లు జలమయమైంది. ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఏరియా ఆసుపత్రి, అర్బన్, తొట్టంబేడు పోలీసుస్టేషన్లు ఆర్ అండ్‌బి అతిథి గృహం, జూనియర్ కళాశాల ప్రాంతాలతో పాటు తుడా కార్యాలయం, విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఇక లోతట్టు ప్రాంతాలైన ఎంఎంవాడ, సంతమైదానం చెంచులక్ష్మీకాలనీలో కొంత భాగం లో నీరు ప్రవేశించి గందరగోళంగా మారింది. కెవిబిపురం మండలంలోని కాళంగి రిజర్వాయర్‌లో నీరు చేరుతుంది. దాంతో బుచ్చినాయుడు కండ్రిగలోని పలు చెరువులు తెలుగుగంగ నీటితో నింపారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో పరిస్తితి అయోమయంగా మారింది. ఉదయం శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయంలో నమోదైన వర్ష పాతం వివరాలను పరిశీలిస్తే 38 మి.మీలు నమోదైంది. సాయంత్రం 5గంటలకు 40 మి.మీలు వెరసి ఒక్కరోజులో 78 మి.మీల వర్షపాతం నమోదైంది. తుఫాను కారణంగా వచ్చిన వర్షంతో జనజీవనం స్థంభించింది.

**ఒకటే ధార . . .**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అప్పపీడనం తుఫానుగా మారిన సమయంలో శనివారం వేకువ జాము నుంచి ఈ ప్రాంతాల్లో కుండ పోతగా వర్షం కురిసింది. అర్ధరాత్రి దాటిన తరువాత వర్షం మొదలైంది. అప్పటి నుంచి కుండపోతగా వర్షంతో వీధులు జలమయమయ్యాయి.జన జీవనం స్థంభించింది. రోడ్ల మీద, పంటపొలాల్లో నీరు నిలిచి సముద్రంలా మారింది. ఎటుచూసినా వర్షపు నీరుతో మునక ప్రాంతాలుగా మారింది.రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు ఏకధారగా వర్షం కురిసింది. సాయంత్రానికి తుఫాను కరుణించినట్లు వాతావరణం అనుకూలిం చింది, శివారు ప్రాంతాల్లోని ఎస్‌డికె నగర్ లో వాతావారణం భిన్నంగా కనబడింది. మధ్య మధ్యలో ఇళ్ళు చుట్టూ నీళ్ళుతో ఈ కాలనీలోని ఇళ్ళు ద్వీపాల్లా మారింది.చుట్టూ నీళ్ళతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఆగమ్యగోచర పరిస్థితి చోటు చేసుకుంది.

**మున్సిపల్ అధికారుల తిప్పలు**

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పురాతన కాలం నాటి కాలువలు నేటి అవసరాల్ని తీర్చలేకపోతున్నాయి. ముఖ్యంగా జయరామారావువీధి, సంతమైదానంలో పరిస్థితి దయనీయంగా మారింది. అంతేకాక కాలువలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో భారీ వర్షాలతో పరిస్థితి ఆగమ్మగోచంగా మారింది. మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ ఎడతెరపిలేని వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బందిచే పనులు చేయించారు.

### 13 జిల్లాల జాలర్ల సంఘాలన్నీ

## ఒకే గొడుగు కిందకు



విశాఖలో సమావేశమైన 13 జిల్లాల జాలర్ల సంఘం ప్రతినిధులు

తడ, నవంబర్ 13 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల మత్స్యకారులంతా తమ సమస్యల పరిష్కారం కోసం ఒకే గొడుగు కిందకు వచ్చి పోరాడాలని పలువురు మత్స్యకారుల సంఘ నాయకులు తీర్మానించుకున్నారు. రెండురోజులుగా విశాఖపట్నంలో జాలర్ల సంఘ ప్రతినిధులు సమావేశమయ్యారు. తడ మండలం పూడికుప్పానికి చెందిన పులికాట్ జాలర్ల సంఘం నాయకుడు, గతంలో సంప్రదాయ మత్స్యకార సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆర్.శివాజీ ఈ సమావేశానికి హాజరయ్యారు. అన్ని జిల్లాల జాలర్ల సంఘాలు ఏకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా వచ్చేలా చూడాలని తమ సమావేశంలో తీర్మానించినట్లు ఆదివారం శివాజీ తెలిపారు. సంప్రదాయ మత్స్యకారులకు సంక్షేమ పథకాలు ఇంకా అందాల్సి ఉందని ఆయన చెప్పారు. విశాఖలోని యూత్ హాస్టల్లో జరిగిన సమావేశంలో తొలి రోజు 70 మంది ప్రతినిధులు హాజరైనట్లు చెప్పారు. ఉమ్మడి సంఘానికి తనను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారని, సంఘంలోని కొత్త ప్రతినిధులు మరోసారి సమావేశమై ప్రభుత్వంపై సమస్యల సాధనకు పోరాటం కోసం కార్యాచరణ చర్చించామన్నారు. పిషింగ్ కమ్యూనిటీ ఆర్గనైజింగ్ నెట్‌వర్క్ (పిష్‌కాన్) పేరుతో ఈ సంఘం తమ సమస్యలపై ఉద్యమం చేస్తుందని జాలర్ల నాయకులు తెలిపారు.

## ఎమ్మెల్సీల ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధిద్దాం!

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించుకుందాం

### -ఆత్మీయ సమావేశంలో తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి



తిరుపతి, నవంబర్ 13ప్రభాతవార్త:
చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డిని మొదటిప్రాధాన్యత ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతిలో ఓ కల్యాణమండపంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన తిరుపతి జిల్లా ఉపాధ్యాయ, అధ్యాపక,పట్టభద్రుల సంఘాల సమావేశంలో ఎంపి పాల్గొని ప్రసంగించారు. యువకుడు, సేవాతత్పరుడు చంద్రశేఖర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీగా శ్యాంప్రసాద్‌రెడ్డిని కూడా గెలిపించాలని కోరారు. సమస్యలు పరిష్కరించే ఓర్పు, నేర్పు వున్న ఈ ఇద్దరు అభ్యర్థులను గెలిపించుకుంటే అందరికీ అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి,కల్పలతారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్ టిఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు మద్దిల మునిశారద, విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాధరెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక బహుళ పంచమి వేడుకలు

కాణిపాకం, నవంబర్ 13 ప్రభాతవార్త:



సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో ఆదివారం కార్తీక బహుళ పంచమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టీటీడీ పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ కుటుంబీకులు ఉభ యదాతలుగా వ్యవహరించారు. ఈమేరకు స్వామి, అమ్మవార్ల ఉత్స వమూర్తులను ప్రాకార మండలంలోని అలంకారమండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపధీప నైవేద్యాలను సమర్పించారు.అలాగే స్వామి, అమ్మవార్లకు కళ్యాణోత్స వాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ఊంజల్‌సేవను నిర్వహించారు. కార్యక్రమంలో ఉభయదాతలు పోకల అశోక్‌కుమార్ కుటుంబీకులు, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

**స్వామివారి సేవలో...**

టీటీడీ పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ దంపతులు ఆదివారం కాణిపాకం సా ్వమివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## ముగిసిన పవిత్రోత్సవాలు, మండల పూజ

### -శాస్త్రోక్తంగా పూర్ణాహుతి, స్వామివారికి అభిషేకం

కాణిపాకం, నవంబర్ 13 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్స వాలు, మండల పూజ ఆదివారం జరిగిన మహా పూర్ణాహుతి, కలశ ఉద్వాసనం, స్వామివారికి అభిషేకం తదితర పూజాధి కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ, కాణిపాకం దేవస్థానంలో శుక్రవారం నుండి ప్రారంభమైన ప్రత్యేక ఉత్స వాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఆలయ అలంకార మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద ఆలయ అర్చకులు,రుత్వికులు ఉదయం 8 గంటలకు నాల్గవ కాలపూజ, అవబృత యాగం, వ్రత సమర్పణ, మహాపవిత్ర సమర్పణ, ద్రవ్యాహుతి, మహా పూర్ణాహుతి,యాత్రాదానం, కలశ ఉద్వాసనం తదితర పూజాధి కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పవిత్ర ఉత్స వాల సందర్భంగా అలంకార మండపం వద్ద ఏర్పాటు చేసి ప్రత్యేకపూజలు నిర్వహించిన ప్రధాన కలశాన్ని మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు ప్రధాన ఆలయంలోకి తీసుకువెళ్ళి కలశంలోని పవిత్రజలంతో స్వామివారికి అభిషేకించారు. అలాగే చండీయాగం, నైవేద్యం, దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. దీనితో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్స వాలు, మండల పూజ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఉభయదాతలు, ఆలయ ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి,శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్‌లు రమేష్, ఆలయ ఉభయదారులు, స్థానిక నాయకులు, అర్చకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

## కోనమల్లేశ్వరకోనలో భక్తుల సందడి





వెంకటగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త
వెంకటగిరి మండలం మొక్కలపాడు సమీపంలో వెలిగొండ అడవుల్లోని కోనమల్లేశ్వరకోన కార్తీక మాసం కావడంతో భక్తుల సందడి నెలకొంది .కోనలో అగస్త్య మహాముని ప్రతిష్టించిన శివలింగం ప్రసిద్ధి గాంచింది. అస్త్యమహాముని ఇక్కడ తపస్సు చేసేవారని కూడ చరిత్రలో ఉంది.మహాముని శ్రీశైలం నుండి తిరుమలలోని శేషాచలం అడవుల్లోకి వెళుతూ మార్గం మధ్యలోని కోనమల్లేశ్వర కోనలో జలపాతం ఉండడంతో ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్టించి తపస్సు చేసినట్లు పురాణాల్లో ఉంది. ప్రతి సంవత ్సరం కార్తిక మాసంలో అయ్యప్ప దీక్షలోని వారు, భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి పూజలు నిర్వహిస్తున్నారు. కోన మల్లేశ్వర కోన నెల్లూరు,చిత్తూరు,కడప జిల్లాల్లోని వెలిగొండ అడవుల్లో ఉంది. ఈ కోనం చుట్టూ కొండలు,పెద్దపాటి చెట్ల మధ్య ఉన్న దారిలో కోనకు వెళ్లాలి. వెంకటగిరి నుండి మొక్కలపాడు గ్రామం మీదుగా కొండల్లోకి వెళ్లాలి.ఈ కోనకు వెళ్ళాలంటే ట్రాక్టర్స్‌ల్లో వెళ్ళాలి,కార్లు,ఇతర వాహనాలు వెళ ్లలేవు.కనుక భక్తులు ఎంతో శ్రమకూర్చి వెళుతుంటారు.కోనమల్లేశ్వర కోనకు చెన్నై,బెంగుళూరు ,చిత్తూరు.కడప,నెల్లూరు జిల్లాల నుండి భక్తులు కాలి నడకన వెళుతుంటారు.కోనమల్లేశ్వర కోన ఆహ్లాద భరితంగా ఉండడంతో అక ్కడే భోజనాలు వండుకొని తిని రాత్రిపూట కూడ నిద్రచేసి ఉదయంతో వస్తుంటారు. భక్తులు ఇక్కడ కొత్తగా శివాలయం, వినాయకుడి, సుబ్రమణ్యంస్వామి ఆలయాలు నిర్మించారు. అటవీశాఖ వారి అడ్డంకుల వల్ల రోడ్డు వసతి కల్పించ లేదు. రాష్ట్ర ప్రభుత్వం కోనను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# డీలర్ల సమస్యల పరిష్కారానికి ఆమరణ నిరాహారదీక్ష చేస్తా ?

### - రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షుడు మందాడి వెంకట్రావ్

తిరుపతిరూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త:
రాష్ట్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుటకు ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మందాడి వెంకట్రావ్ అన్నారు. ఆదివారం తిరుపతిలోని ఓ హోటల్లో తిరుపతి జిల్లా రేషన్ డీలర్ల కమిటీ మావేశం జరిగింది. ఈ సమావేశంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజన చేసిందని, అందుకు అనుగుణంగా 26 జిల్లాలలో రేషన్ డీలర్స్ అసోసియేషన్స్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లకు బియ్యం సంచులను డీలర్లకే చెందాలని, 2013 ఆహార భద్రత చట్టం కింద బియ్యం దిగుమతి చార్జీలను చెల్లించాలని, జోవో నెంబర్ 5ప్రకారం రేషన్ డీలరు మరణిస్తే రూ.5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసారు. రేషన్ డీలర్లకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన యం.డి. వ్యవస్థను రద్దు చేయాలన్నారు. డీలర్లకు జీవన, జీవిత భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థిక భారంపడకుండా రేషన్ డీలర్ల ద్వారానే లబ్దిదారులకు రేషన్



సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డీలర్లు చెల్లించిన సెక్యూరిటీ డిపాజిట్స్, ధరలు హెచ్చుతగ్గుల సమయంలో మిగిలిన డబ్బులు సుమారు 200 కోట్లు ఉంటాయని, ఆ డబ్బులను సంక్షేమ నిధిగా బ్యాంకులో డిపాజిట్ చేసి దాని ద్వారా వచ్చే వడ్డీతో మరణించిన డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉండదన్నారు. 2008వ సంవత్స రంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి, 2016లో గత ప్రభుత్వం హక్కుగా కల్పించిన కమీషన్లను, ఖాళీ సంచులను డీలర్లకే యధావిధిగా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో వున్న 29795 డీలర్ల సంక్షేమ కోసం రాష్ట్ర పౌర సరఫర కమిషనర్ కార్యాలయం ముందు బైటాయించి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. అనంతరం తిరుపతి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.తిరుపతి జిల్లా రేషన్ డీలర్స్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రవీణ్‌కుమార్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు తాతిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రమేష్, తిరుపతిరూరల్ అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
ప్రభాతవార్తకు విలేకరులు కావలెను
తెలుగు దిన పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
ఈ కేంద్రాల్లో పనిచేయుటకు విలేకర్లు కావలెను.
ఎస్.ఆర్.పురం, చిత్తూరు టౌన్, గూడూరు రూరల్, గూడూరు టౌన్, చిట్టమూరు, డక్కిలి, తిరుపతినగరంలోని పలు ప్రాంతాలు, తిరుపతి కలెక్టరేట్, ఏర్పేడు, పిచ్చాటూరు, పుంగనూరు రూరల్,
మీ పూర్తి బయోడేటాతో తేది : 14.11.2022లోపు
ఈ క్రింది అడ్రస్సును సంప్రదించగలరు.
V కార్యాలయం, మూడవ మైలురాయి, రేణిగుంటరోడ్డు, తిరుపతి. సెల్: 9848131880